

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కలువాయమ్మ! కాపాడమ్మా!!

రోజురోజుకి ఉధృతమౌతున్న నిరసన సెగ



**కలువాయి డిసెంబర్ 12 ప్రభాతవార్త** కలువాయి మండలాన్ని ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ పరిధి నుండి గూడూరు రెవిన్యూ డివిజన్ పరిదిలోని తిరుపతి జిల్లాకు మార్పువిషయమై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కలువాయ మండల ప్రజలు ఇందుకు వ్యతిరేఖంగా నిరసనలు ర్యాలీలు కలువాయి సేవ్ నిరసన సెగలు ఉధృతమౌతున్నాయి. కలువాయి సేవ్, తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు అంటు స్దానిక బస్టాండ్ కూడలి నందు 4 వ రోజు శుక్రవారం రిలే నిరాహారదీక్షకు నిరసన కారులు మండలంలోని చింతలాత్మకూరు సర్పంచ్ ప్రభావతమ్మ తోపాటు తిరుమలపాడులోని మహిళలు పెద్దఎత్తున నిరాహారదీక్షలు పాల్గోన్నారు. మండలంలోని అన్ని ఉపాధ్యాయ యూనియన్ సంఘాల నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు పెద్దఎత్తున రిలేనిరాహరదీక్షలో పాల్గోని నినాదాలుచేస్తు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నిరసన కారులు మాట్లాడుతు మండలాలను ఇతర జిల్లాలో మార్చులనుకున్నప్పుడు ఆయా మండలాలోని ప్రజా ప్రతినిధులు,జిల్లాలోని ఎమ్మెల్యేలను కనీసం చిన్న చర్చ్ సంప్రదింపులు చేయడం సాంప్రదాయం ఇప్పుడు ఆ పరిస్ధితి లేకుండా బైటకు వచ్చిన తరువాత ప్రజల వ్యతిరేఖతను తీవ్రస్దాయిలో నిరసనలు వ్యక్త పరుస్తుండగా ఇందుకు ప్రభుత్వం స్పందించక పోవడం పునర్విభజన కోసం ఏర్పాటు అయిన మంత్రి వర్గ ఉపసంఘానికి స్పర్శ లేకపోవడం భాధాకర మైన విషయ మని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## లంకా దినకర్‌కి ఆత్మీయ ఆహ్వానం పలికిన ఎమ్మెల్సీబీద రవిచంద్ర



**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు పర్యటనలో భాగంగా ఎంపీ బీద మస్తాన్‌రావు నివాసానికి విచ్చేసిన 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. దినకర్‌కి ఆత్మీయ ఆహ్వానం పలికిన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర. జిల్లా అభివృద్ధికి చెందిన పలు అంశాలతో పాటు ప్రభుత్వ పథకాల అమలుపై చర్చ. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో రూ.5.75 కోట్లు దాటిన సీఎంఆర్ఎఫ్ సాయం



**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవా్త-వైద్యం** నెల్లూరు వేదాయపాలెం కార్యాలయం లో శుక్రవారం 59 మందికి రూ.33.54 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు ఉదారంగా సాయం అందుతోంది. సీఎం చంద్రబాబు నాయుడు పేదల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి దరఖాస్తును ఆమోదించి సాయం చేస్తున్నారు.

## రాష్ట సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా మలిశెట్టి

**కావలి,డిసెంబరు12ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా కావలి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట కార్యదర్శి, మాజీ ఏయంసీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లును నియమించారు. రాష్ట సివిల్ సప్లయిస్ కార్పోరేషన్‌లో ఐదుగురు డైరెక్టర్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా అందులో మలిశెట్టి వెంకటేశ్వర్లుకు స్ధానం దక్కింది. రెండు సంవత్సరాలపాటు ఈ పదవిలో కోనసాగడం జరుగుతుంది. ఈ సందర్బంగా మలిశెట్టి అభిమానులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబరు 12, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 6408 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.272 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి100, పెన్నా డెల్టా 0, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 2650 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 100.073 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## లక్ష్యాలను సాధించి జిల్లాను ముందు వరుసలో ఉంచాలి

- 20 సూత్రాల పథక ఛైర్మన్ లంకా దినకర్
- విద్యా, వైద్య రంగంలో ఆయా శాఖలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించి జిల్లాను ముందు వరుసలో ఉంచాలి
- జిల్లాలో యన్.టి.ఆర్ వైద్య సేవలో సుమారు 158 కోట్లతో 79 లక్షల మందికి వైద్య సేవలు
- జిల్లాలో తల్లికీ వందనం కార్యక్రమం ద్వారా సుమారు 2506 స్కూల్స్‌లలో 2,90,000 వేల మందికి 434 కోట్ల రూపాయలు చెల్లింపు
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, శాసన మండలి సభ్యులు బీదా రావిచంద్రా, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డిలతో కలసి సమీక్షా సమావేశం




**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణములో 20 పాయింట్ ప్రోగ్రాం అమలులో భాగంగా విద్య, వైద్య అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, శాసన మండలి సభ్యులు బీదా రావిచంద్రా, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డిలతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించిన అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఫిబ్రవరీ 2025 మాసములో తోలి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినదని, నేడు రెండవ సమీక్షా సమావేశంలో విద్య, వైద్యం పై సమీక్షించడం జరిగిందని తెలిపారు. డొక్కా మాణిక్యమ్మతో మధ్యాహ్న భోజనం, తల్లికి వందనం, తల్లి తండ్రులు ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించుట ద్వారా పిల్లల పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని, విద్యా రంగంలో చేస్తున్న సంస్కరణలు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనతో ప్రస్తావించారని, తద్వారా ఇతర రాష్ట్రాలలో అమలు చేయాలని అన్నారన్నారు. పలు విషయాలలో ఆంధ్ర ప్రదేశ్ ఒక మోడల్ కావాలని లంకా దినకరన్ అన్నారు. పలు పథకాల అమలుపై గ్రామీణ నీటి సరఫరా, మునిసిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో విపులంగా సమీక్షించడం జరిగిందన్నా రు. ప్రధాన మంత్రి మాతృ వందనం, జనని శిశు సంక్షేమం పదకలాపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. మునిసిపాలిటీలకు సిఎఫ్ఎంఎస్ ద్వారా నిధులు అందించుట ద్వారా నెల్లూరు కార్పోరేషన్‌కు నెలకు ఆరు నుండి 7 కోట్ల రూపాయ లు వస్తున్నాయన్నా రు. అనీమియా ముక్త భారత్‌కు అందరూ కృషి చేయాలన్నారు. మాతృ అభియాన్ క్రింద రక్త పరీక్షలు ప్రత్యేక డాక్టర్లచే నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లాలో 100 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్నాయని ఏప్రియల్ నుండి అక్టోబర్ వరకు 3153 ప్రసవాలు జరిగాయన్నారు. జిల్లాలో 497 ఆయుష్ మంది రాలు సేవలు అందిస్తున్నయన్నారు. రాష్ట్రీయ బాల స్వస్త కార్యక్రమం ద్వారా చిన్న పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారి శస్త్ర చికిత్సలు, కళ్ళ జోళ్ళు అందించడం జరుగుతున్నద న్నారు. నెల్లూరు జిల్లాలో నాలుగు డయాలసిస్ కేంద్రాలు కందుకూరు, ఆత్మకూరు, పొదలకూరు వింజమూరులలో ఉన్నాయని ఇప్పటి వరకు గత సంవత్సరము నుండి నేటి వరకు సుమారు 8700 మందికి 46 వేల వరకు సెషన్స్ చేపట్టారన్నారు. అంగ వైకల్యం కలిగిన వారికి అందించే సదరన్ సర్టిఫికెట్లు 20242025 సంవత్సరములో 6282 మందికి 20252026 సంవత్సరానికి ఇపటి వరకు 2361 మందికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఐ.యం.ఆర్ (చిన్నపిల్లల మొర్టాలిటి రేట్) వెయ్యి మందికి 4 గురు గా నమోదు అయిందని, అదేవిధముగా ఎంఎంఆర్ (మదర్ మొర్టాలిటి రేట్) కొంచెం హెచ్చుగా ఉందని, ఈ విషయమై తగు శ్రద్ధ తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. జిల్లాలో 108 వాహనాలు 40,104 వాహనాలు 43 మరియు 102 వాహనాలు 20 సేవలు అందిస్తున్నాయ న్నారు. సేవలు అందించడంలో మరింత తొందరగా సేవలు అందిచేలా చూడాలని సూచివడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 70% శాతం ఆయుష్ కార్డులు ఇప్పటి వరకు అందించడం జరిగిందన్నారు. జిల్లాలో తల్లికీ వందనం కార్యక్రమం ద్వారా సుమారు 2506 స్కూల్స్‌లలో 2,90,000 వేల మందికి 434 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు.

## తిరుపతి జిల్లా వద్దు అంటు మండలంలో పెద్ద ఎత్తున కోవ్వొత్తుల ర్యాలీలు

..అన్ని గ్రామాలలో మూకుమ్మడిగా కోవ్వొత్తుల ర్యాలీ

..తిరుపతి జిల్లా వద్దు, నెల్లూరు కావాలి అంటూ నినాదాలు






**రాపూరు, డిసెంబరు 12, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా మాకు వద్దు కన్నతల్లి లాంటి నెల్లూరు జిల్లానే మాకు కావాలి అంటూ రాపూరు మండలంలో శుక్రవారం రాత్రి పెద్ద ఎత్తున కోవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాయంత్రం 6 గంటల సమయంలో రాపూరు మండల వాసులమైన తమకు తల్లి లాంటి నెల్లూరు కావాలి తిరుపతి వద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గోని నెల్లూరు జిల్లాకు మద్దతుగా నినాదాలు చేశారు. రాపూరు పాత బస్టాండ్ నుండి బాలాజీ కాంప్లేక్స్ కూడలి వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. సైదాదుపల్లి, సిద్దవరం, అకిలివలస, పంగిలి గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గోని కోవ్వోత్తులు వెలిగించి వారి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లు ఈ విషయమై మరోమారు పరిశీలించి రాపూరు,కలువాయి, సైదాపురం మండలాల లోని ప్రజల అభిప్రాయాన్ని సేకరించి వారి అభిష్టం మేరకు ఈ మూడు మండలాలను నెల్లూరులోనే కోనసాగించాలని వారు డిమాండ్ చేశారు. త్వరలో జిల్లా సాధన కోసం పెద్ద ఎత్తున నిరాహార దీక్షలు చేయనున్నట్లు జెఎసి నాయకులు చెపుతున్నారు.

## వైఎస్సార్‌సీపీ ఆంధ్రరాష్ట రైతు విభాగపు జనరల్ సెక్రటరీగా మావులూరు



**ఇందుకూరుపేట, డిసెంబర్ 12, ప్రభాత వార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి సూచనల మేరకు ఇందుకూరుపేట మండల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు అయినటువంటి మావులూరు శ్రీనివాసులురెడ్డిని వైఎస్సార్‌సీపీ ఆంధ్రరాష్ట్ర రైతు విభాగపు జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీగా నియమితులైన శ్రీనివాసులురెడ్డికి పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## కావలి పట్టణ అభివృద్ధికి రూ.35 కోట్లు మంజూరు

..కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి



**కావలి, డిసెంబరు 12, ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే బ్రహ్మంగారు ఊహించిన కనకపట్నంగా కావలి పట్టణం మారుతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణ అభివృద్ధికి రూ.35 కోట్లు కేటాయించి సిసి రోడ్డు, సిక్స్‌లైన్ తారు రోడ్డు పనులకు పెద్ద ఎత్తున రాష్ట ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఉదయగిరి బ్రిడ్జ్ సెంటర్, యానాది రెడ్డి విగ్రహం వద్ద నుండి బృందావనం కాలనీ వరకు డ్రైన్ ట్రూ ట్రైన్ సీసీ రోడ్ల నీర్మాణానికి , బృందావన కాలనీ నుండి మసునూరు హైవే వరకు సిక్స్ లైన్ తారు రోడ్డు నిర్మానానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కావలి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట ప్రభుత్వం నిధులు విడుదల చేసినందకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కావలి నియోజకవర్గ ప్రజల తరపునుండి ధన్యవాధాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. కావలి పట్టణంలో రాబోయే నెలల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కోనసాగుతాయాని రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, తెలియచేశారు. ఈ పనులు పూర్తయితే కావలి పట్టణ రూపురేఖలు పూర్తిగా మారిపోతయన్నారు.

## రాత్రి వైకాపా! ఉదయం టిడిపి!!

- గోడమీద పిల్లులా పార్టీలు మారుతున్న కార్పోరేటర్లు
- అపహాస్య మవుతున్న ప్రజాస్వామ్యం





**నెల్లూరు,డిసెంబరు12 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు కార్పొరేషన్‌లోని కొందరు కార్పొరేటర్ల తీరు గోడమీద పిల్లులా తయారైంది. గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీ నుండి 6వ డివిజన్ కార్పొరేటర్ మస్తానమ్మ, 5వ డివిజన్ కార్పొరేటర్ ఒబిలి రవిచంద్ర, 51వ డివిజన్ కార్పొరేటర్ కాయల సాహితి, 16వ డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, 34వ డివిజన్ కార్పొరేటర్ షేక్.షమీదాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పించుకుని మరి ఆ పార్టీలో చేరారు. తెలుగు దేశం నాయకుల తాయిలాలు,హామీలు నచ్చాయో లేక వారి బెదిరింపులు పలించాయో తెలియదు గానీ శుక్రవారం తెల్లవారేలోపు వైకాపాలో చేరిన ఐదుమంది కార్పొరేటర్లలో 5వ డివిజన్ కార్పొరేటర్ ఒబిలి రవిచంద్ర, 6వ డివిజన్ కార్పొరేటర్ మస్తానమ్మలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు కార్పొరేటర్లు ఇరువురు సెల్ఫీవీడియోను విడుదల చేసి తాము తెలియక తప్పుచేసి వైకాపాలో చేరామని, తమ తప్పు తెలుసుకుని తిగిరి తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతామని వీడియోలో పేర్కొన్నారు. దీనిని చూసిన ప్రజలు ముక్కున వేలు వేసుకుని ఒకింత ఆశ్యర్యానికి లోనౌతున్నారు. దీంతో ప్రజలు ఓటు హక్కుతో ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు, ప్రజాస్వామ్యం అపహాస్యాంగా మారుతుంది. రాత్రి వైకాపాలో చేరిన వీరు తెల్లవారేసరికి మళ్లీ టిడీపిలో చేరటం ఏటిం , ఏమి జరిగి ఉంటుందని అనే చర్చ నగరంలో విస్తృతంగా జరుగుతుందని. కాగా గతంలో జరిగిన కార్పోరేషన్ ఎన్నిల్లో కార్పోరేషన్ పరిధిలోని 54 డివిజన్లలో వైకాపా పార్టీ అభ్యర్ధులు విజయం సాధించారు. తెలుగుదేశంకు ఒక్కస్ధానం కుడా దక్కలేదు. కాగా 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేకమంది కార్పొరేటర్లు తెలుగుదేశంలో చేరారు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉన్నా ఇక్కడ నుండే సమస్య మెదలైందని తెలుస్తుంది. వైకాపా నుండి తెలుగుదేశంలోకి వచ్చిన నాటినుండి తమకు తగిన ప్రాధాన్యత లేదని కొందరు కార్పొరేటర్లు బహిరంగంగానే చేస్తున్న వాదన, దీనికి తగినట్టుగానే అనేక సంఘటనలు కూడా నగరంలో జరుగుతూ వచ్చాయి. కానీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టిన సందర్భగా వైకాపా, తెలుగుదేశంల నెంబర్ గేమ్ మెదలైంది 18న మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి ఆమెదించుకోవాల్సి ఉండగా తెలుగుదేశం నుండి 5మంది కార్పొరేటర్లు ఒక్కసారిగా ప్రతిపక్ష హోదాకూడా లేని వైకాపాలో చేరారు. దీనిని జీర్ణించుకోలేని దేశం నాయకులు ఈ ఐదుమందిలో ఇద్దరు కార్పొరేట్లను నయానో,భయానో తెల్లవారే సరికి తెలుగుదేశంలో కొనసాగేలా ఒప్పింకుకుని వారి బలాన్ని38కి చేర్చుకున్నారు. వైకాపాకు ఇప్పటి వరకు ఉన్న12 మందితోపాటూ అదనంగా చేరిన ముగ్గురు కార్పొరేటర్లతో 15మంది సభ్యుల బలం ఉంది. కార్పొరేటర్ల గోడమీద పిల్లులా మారుతున్న తరుణంలో క్యాంపు రాజకీయాలు ప్రారంభమైయ్యాయి. నెల్లూరు నగర, రూరల్ పరిధిలో తెలుగుదేశం కార్పొరేటర్లను కోటంరెడ్డి సోదరులు,మంత్రి నారాయణ అండదండలతో పాండిచెరి ప్రాంతంలో క్యాంపుల్లో ఉంచగా వైకాపాకుచెందిన 15మంది కార్పొరేటర్లు కాపాడుకు నేందుకు వైకాపా నేతలు వారిని క్షేమంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల ప్రయోజనాలు కాపాడండి

- లోక్‌సభలో మత్స్యకారుల సమస్యలను ప్రస్తావించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
- తమిళనాడు, పుదుచ్చేరి నుంచి వచ్చే బోట్లతో స్థానిక మత్స్యకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- స్థానిక మత్స్య సంపదను దోచుకుంటున్నారు, లక్షల విలువైన వలలను నాశనం చేస్తున్నారు
- మీడియం సైజ్‌లో బోట్లు అందించి స్థానిక మత్స్యకారులను ఆదుకోండి
- అంతరాష్ట్ర సమన్వయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయండి
- ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులకు ప్రత్యేక ఆర్థిక భరోసా కల్పించండి




**నెల్లూరు రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** దేశవలో 974 కిలోమీటర్లతో రెండో అతి పెద్ద తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యకారుల ప్రయోజనాలు కాపాడాల్సిన అవసరం ఉందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మైకనైస్ట్ స్టీల్ బోట్స్ వల్ల నలెఊరులోని జువ్వలదిన్నె, ఇస్కపల్లి ప్రాంతాల్లో మత్స్య సంపదను దోచుకుంటున్నారని, దాంతో స్థానిక మత్స్యకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడటంతో పాటు అభద్రతాభావానికి గురి అవుతున్నారు. ఈ మేరకు శుక్రవారం లోక్‌సభలో ఏపీలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర చేపల ఉత్పత్తి లోతైన సముద్ర చేపలు పట్టడం, సముద్ర ఆహార ఎగుమతులు, ఆక్వా కల్చర్‌కు భారతదేశంలో అతి పెద్ద దోహదపడే రాష్ట్రాలలో ఒకటని, ఇక్కడి మత్స్యకారులు భారతదేశ నీలి ఆర్థిక వ్యవస్థకు వెన్నముక అని అన్నారు. అయినప్పటికి, వారు డీప్ సీ ఫిషింగ్ బోట్ల సమసయ వంటి తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారన్నారు. 12 సంవత్సరాలకు పైగా, నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె, ఇస్కపల్లిలోని మత్స్యకారులు తమిళనాడు, పుదుచ్చేరి నుంచి వస్తున్న మైకనైజ్డ్ స్టీల్ బోట్ల చొరబాట్లను పదేపదే ఎదుర్కొన్నారని, ఇవి ఆంధ్ర జలాల్లోకి ప్రవేశించి, లక్షల విలువైన వలలను నాశనం చేస్తూ వారి వేటను స్వాధీనం చేసుకుంటున్నాయని, దీంతో తరచుగా ఘర్షణలు చెలరేగుతున్నాయన్నారు. దీని ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లోని సాంప్రదాయ మత్స్యకారులకు తీవ్ర ఆర్థిక నష్టంతో పాటు అభద్రత ఏర్పడుతోందని సభ దృష్టికి తెచ్చారు. ఈ ఒత్తిళ్ల కారణంగా సాంప్రదాయ మత్స్యకారులలో చాలా మంది ఇప్పుడు లోతైన సముద్ర చేపల వేట వైపు మళ్లాలని కోరుకుంటున్నారని, అయితే ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద ప్రస్తుత సబ్సిడీ సరిపోవడం లేదన్నారు. లోతైన సముద్ర నౌక యొక్క యూనిట్ ధర రూ.120లక్షలు కాగా ఎస్సీ, ఎస్టీ మత్స్యకారులకు రూ.72 లక్షలు, ఓబీసీ మత్స్యకారులకు రూ.48 లక్షలు మాత్రమే సబ్సిడీ ఉందన్నారు. చాలా సాంప్రదాయ కుటుంబాలకు, ఈ ఖర్చు అందనంత దూరంలో ఉందన్నారు. అలాగే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవం తర్వాత కూడా నాకాశ్రయాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి తగినంత లోతైన సముద్ర పడవలు లేవని, బదులుగా మత్స్యకారులకు సుమారు రూ.60లక్షల ఖరీదు చేసే మధ్య తరహా పడవల కొనుగోలుకు మద్దతు కావాలన్నారు. ఈ సందర్భంగా గౌరవనీయ మత్స్యకార మంత్రిని విన్నవిస్తోంది. ఏమనగా తీర మండలాలను నిరంతరం పర్యవేక్షించడానికి అక్రమ బోట్ల ప్రవేశాన్ని నిరోధించడానికి, సాంప్రదాయ మత్స్యకారుల ప్రయోజనాల రక్షణను ఉమ్మడి అంతర్ రాష్ట్ర సమన్వయ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత నౌకాదళాల బలం పొరుగు రాష్ట్రాలతో పోటీ పడటానికి సరిపోనందున, ముఖ్యంగా లోతైన సముద్ర చేపల వేట వైపు మొగ్గు చూపేందుకు ఏపీ మత్స్యకార సమాజానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలను అందించాలని వివరించారు. ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు కష్టపడి పని చేసేవారని, భారతదేశ సముద్ర ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వారని పేర్కొన్నారు. వారి భద్రత, మెరుగైన మౌలిక సదుపాయాలు, లోతైన సముద్ర చేపల వేటకు మద్దతు ఇవ్వాలన్నారు. అందువల్ల సరిహద్దుల మధ్య జరిగే అక్రమ చొరబాట్లను పరిష్కరించడానికి, ఏపీ మత్స్యకారుల కోసం సబ్సిడీ నిబంధనలను సవరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో కోరారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం



బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం సిండికేటు బ్యాంకు రోడ్డు, చెన్నూరు రోడ్డు,ముంబాయి రహదారి మొదలైన ప్రాంతాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ ఏఇ మనోహర్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ ఉండదని చెప్పారు. ప్రజలందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇంట్లోనే ఉరివేసుకుని యువ దంపతులు మృతి



తోటపల్లి గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : మండలంలోని వరకవిపూడి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకున్న దారుణ ఘటన గ్రామాన్నంతటిని కన్నీటి ప్రవంతిలో ముంచేసింది. భార్యా భర్తలైన ఈదూరు నరేష్ (34), ఆయన భార్య ప్రమీలమ్మ (28) ప్రస్తుతం ఆరవ నెల గర్భిణి ఇద్దరూ ఒకే చీరను ఉపయోగించి ఇంట్లోనే ఉరివేసుకుని మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబంలో ఏం జరిగింది? ఈ అతి తీవ్రమైన నిర్ణయానికి ఎందుకు దారితీసింది? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇంకా బయటకు రావాల్సి ఉంది. గ్రామస్తుల సమాచారం ప్రకారం వారిద్దరి మధ్య కొంతకాలంగా చిన్నచిన్న మనస్పర్థలు ఉన్నట్లు తెలుస్తోంది. చిన్న పాటి విషయాలకే ప్రాణాలు తీసుకోవడం ఎంత దారుణమో ఒక ప్రాణం కాదు, గర్భంలోని మరో జీవం కూడా అకాల మరణం పాలైంది అంటూ గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామం మొత్తంలో శోకసంద్రం అలుముకుంది. తల్లిదండ్రులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. వివాహిత దంపతు లు ఇలాంటి నిర్ణయాలను తీసుకోకుండా, సమస్యలు వచ్చినప్పుడు పెద్దల సలహా తీసుకుని, మనోధైర్యంగా పోరాడాలని స్థానికులు భావోద్వేగంతో పిలుపునిస్తున్నారు. జీవితంలో సమస్యలు వచ్చినప్పుడు ఆత్మహత్య వంటి మార్గం ఎప్పటికీ పరిష్కారం కాదు. మనసులో బాధ, ఒత్తిడి, కలత ఉన్నప్పుడు నమ్మకమైన వారితో పంచుకోవాలి. కుటుంబం, స్నేహితులు, పెద్దల సలహాలు జీవితం నిలబెట్టగలవు. ఒక సమస్య కోసం రెండు ప్రాణాలు తెగించడం దారుణం. జీవితం విలువైనది దాన్ని కాపాడుకోవాలి.

## ప్రభుత్వ భూమిపై ఆక్రమణ ఆరోపణలు

– గ్రామస్తుల ఆందోళన తీవ్రం



తోటపల్లి గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : మండలంలోని ఈదూరు బిట్-1 రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 42/1లో ఉన్న 3 ఎకరాల 65 సెంట్ల ప్రభుత్వ (గ్రామనత్వం) భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకున్నారని స్థానిక మల్లికార్జునపురం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ అవసరాల కోసం కేటాయించిన ఈ భూమిని తిరిగి గ్రామానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు ఆందోళనకు దిగారు. పక్కనే ఉన్న 42/2 సర్వే నంబరుతో ఈ ప్రభుత్వ భూమిని కలిపి అక్రమంగా వినియోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకుని భూమిని రక్షించాలని రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. భూమి వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, గ్రామసభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడమే సరిపోతుందని రెవెన్యూ అధికారులు చూపుతున్న వైఖరిపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## నేడు విద్యుత్ పరిరక్షణ పనులపై సరఫరా నిలిపివేత



తోటపల్లి గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : మండలంలోని విద్యుత్ పరిరక్షణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. నరుకూరు-కోడూరు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు ఈ నిలిపివేత వర్తించనున్నది. చింతోపు, మంగలదొరువు, సౌత్ ఆములూరు, విలుకానిపల్లి, పొట్లపాడి, కొత్తపాలెం, వెంకన్నపాలెం, మహా లక్ష్మీపురం, కోడూరు తదితర గ్రామాల్లో 33 కెవి లైన్లపై జరుగుతున్న పరామర్శ/పరిరక్షణ (మెయింటెనెన్స్) పనుల కారణంగా విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ నిలిపివేత సమయంలో అత్యవసర పనులు ఉంటే ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అసౌకర్యం లేకుండా సహకరించాలని అధికారులు సూచించారు.

## టీడీపీకి ఎందుకింత వణుకు..?




నెల్లూరు రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త : నెల్లూరు మేయర్ అవిశ్వాస తీర్మాణం నేపధ్యంలో వైఎస్సార్‌సీపీ ఇంకా ఏ నిర్ణయం తీసుకోకుండానే, కూటమి పార్టీలు పాండిచ్చేరికి క్యాంప్ రాజకీయాలకు వెళ్లడం చూస్తుంటే, ఇప్పటికే నైతికంగా వైఎస్సార్‌సీపీ గెలిచేసినట్టే అని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 41 మంది బలం ఉందని చెప్పుకునే టీడీపీకి ఐదుగురు కార్పొరేటర్లు తిరిగి వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపుతుండటమే భయంగా మారిందన్నారు. అధికారంలో ఉన్న టీడీపీ నేతలు కార్పొరేటర్ల భార్యా, పిల్లలకు ఫోన్‌లుచేసి గంజాయి కేసులు పెడతామంటూ బెదిరించడం, అర్ధరాత్రి పోలీసులతో కిడ్నాప్‌లు చేయించడం రాజకీయంగా దిగజారుడు స్థాయికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎనిమిది నెలల మాత్రమే పదవీ కాలం ఉన్న మేయర్ కుర్చీ కోసం పోలీసులు కార్పొరేటర్లను డెలివరీ బాయ్‌లా తీసుకెళ్తున్నారంటే రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఎంత పతనమైందో అర్థమవుతోందన్నారు. వైఎస్సార్ హయాంలో అగ్రస్థానంలో ఉన్న ఏపీ పోలీసులను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఫైర్ అయ్యారు. రూ.10 కోట్ల వర్కులు ఇచ్చినా టీడీపీలో ఉండటానికి కార్పొరేటర్లు ఆసక్తి చూపడం లేదని, కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో తిరిగి వైఎస్సార్‌సీపీని ఆశ్రయిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలకు ఇంకా మూడు న్నరేళ్లు ఉండగానే ప్రజల్లో మళ్లీ వైఎస్ జగన్ సీఎం అవుతారన్న స్పష్టత వచ్చింది. అదే టీడీపీకి అసలు భయం అన్నారు. యానాదులకు వైఎస్ జగన్ ఇచ్చిన రాజకీయ అవకాశాన్ని బలవంతంగా లాక్కోవా లనుకో వడం సిగ్గుచేటని, ఎస్టీలకు దక్కిన గౌరవాన్ని కూటమి నాయకులుకాలరాయొద్దని హెచ్చరించారు. నెల్లూరు జిల్లాను శాంతి యుత ప్రాంతం నుంచి రౌడీయిజం, డ్రగ్స్, గంజాయి అడ్డాగా మర్చిందన్న ఆరోపణలు ఆయన గట్టిగా వినిపించాయి. పల్నాడు ఘటనపై మాట్లాడుతూ టీడీపీలో వర్గపోరు వల్ల జరిగిన హత్యను రాజకీయ కక్షతో వైఎస్సార్‌సీపీ నేతలైన పిన్నెల్లి సోదరులపై బలవంతంగా మోపడం దారు ణమని, వారిని జైలులో పెట్టి టీడీపీ రాజకీయ లాభం చూసుకుంటోందని మండిపడ్డారు. ఈ అక్రమా లని న్నంటికి భవిష్యత్తులో కూటమి ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదు. మా నాయకులు జైలు బెత్తానికి భయపడరు అని అనిల్ స్పష్టం చేశారు.

## పేకాట స్థావరంపై 'పేట' పోలీసుల దాడి



అనుమసముద్రంపేట ,డిసెంబరు12ప్రభాతవార్త: ఏఎస్‌పేట మండలంలోని అనుమసముద్రం గ్రామ పొలాల్లో ఓ పేకాట స్థావరంపై శుక్రవారం ఏఎస్‌పేట ఎస్ఐ ఎ.సైదులు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుమందిని అదుపులోకి తీసుకునానరు. వారి నుండి 10,600 రూపాయలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్ప డినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఈ సంద ర్భంగా హెచ్చరించారు. ఈదాడుల్లో ఎఎస్ఐలు విక్రమ్‌రావు, భాస్కర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ మధు, షబ్బీర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్లకు బీజేపీ అధ్యక్షుని ఆహ్వానం



వింజమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : అటల్ మోడీ సుపరి పాలన బస్సు యాత్రకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీపారెడ్డి వంశీధర్‌రెడ్డి స్థానిక నేతలతో కలిసి ఆహ్వానించారు. వికసిత భారత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈనెల 15వ తేదీన జరిగే బస్సు యాత్రకు నెల్లూరుకు విచ్చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన బస్సు యాత్ర నెల్లూరు అయ్యప్ప గుడి సెంటర్ నుండి ప్రారంభమై ముత్తు కూరు గేటు వరకు సాగుతుందని అనంతరం ముత్తుకూరు గేటు వద్ద మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహ విష్కరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి వెళ్లాలని కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు నామినేటెడ్ చర్మన్లు, డైరక్టర్లు విచ్చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వింజ మూరు మండల బీజేపీ అధ్యక్షులు అంబటి ఈశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పని రాజు, జిల్లా కార్యదర్శులు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, వడ్డే శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శివ పార్వతి, వరికుం టపాడు సీతారాంపురం మండల అధ్యక్షులు ప్రభాక ర్‌రెడ్డి, కాశీరావు, సొసైటీ డైరక్టర్ హరిగోపాల్‌రెడ్డి, ఉదయగిరి మాజీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, వింజమూరు మండలం మాజీ అధ్యక్షులు దేగ మధు యాదవ్, మద్దూరు నాగేశ్వర్‌రెడ్డి, అందే నాగయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

## కదం తొక్కిన అంగన్వాడీలు

– చంద్రబాబు, లోకేష్‌కు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

– కలెక్టరేట్ ఎదుట బైటాయించిన అంగన్వాడీలు – డీఆర్‌ఓకు వినతిపత్రం సమర్పణ



నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 12, ప్రభాతవార్త : కూటమి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ అంగన్వాడీలు రోడ్డెక్కారు. తమకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలంటూ కలెక్టరేట్ వరకు కదం తొక్కారు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరులో నిరసన తెలుపుతూ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు షేక్ రెహనాబేగం మాట్లాడుతూ పేదవర్గాలకు చెందిన కిషోర బాలికలు, గర్భవతులు, బాలింతులకు ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు సేవలందిస్తున్నామని, అంగన్వాడీల సేవలతో శిశు మరణాలు, బాలింతల మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. అయితే ఇలాంటి సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు 2019 నుండి వేతనాలు పెంచలేదని, సమస్యల పరిష్కారం కోసం 2023 డిసెంబర్లో 42 రోజుల పాటు సార్వత్రిక సమ్మె నిర్వహించినప్పుడు ప్రభుత్వం 2024 జూలైలో వేతనాలు పెంచతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేతనాలు పెంచుతామని వాగ్దానం చేసిందని, గ్రాట్యూటి ఇస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొందని, 18 నెలలు అయినా ఇదిగో అదిగో అంటూ చెప్పడం తప్పిస్తే ఇప్పటి వరకు ఆచరణలో వేతనాలు పెంచలేదని, మినీవర్కర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల మెరుగైన సేవలు అందించేందుకు బడ్జెట్ పెంచాలని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలోనే ఉంచాలని జీఓ ఇవ్వాలని, ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు పనిచేస్తున్న వారికి ఐదు సంవత్సరాలలోకసారి వేతనాలు పెంచాలన్నారు. ప్రభుత్వం జీతాలు పెంచడంలో నిర్లక్ష్యం చేస్తుందని, రకరకాల యాప్ల ద్వారా పనిచేయని ఫోన్లతో పనిభారంతో పిల్లలకు ప్రీస్కూల్ జరవలేకున్నారన్నారు. పెరిగిన ధరలకు సమానంగా కనీస వేతనం రూ.24,860లు పెంచాలని గుజరత్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఇవ్వాలని ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలకు వేతనం పెంచాలని, స్టోరేజ్ ఉండే 5జీ ఫోన్లు ఇవ్వాలని, 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, అన్ని యాప్‌లు కలిపి ఒక యాప్‌గా మార్చాలన్నారు. ఎస్ఆర్ఎస్ఏ రద్దు చేయాలన్నారు. గత సమ్మెకాలంలో అంగన్వాడీలకు సీయం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ ధర్నాలో సీఐటీయు నాయకులు, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎల్వి శేషమ్మ, కోశాధికారి మల్లెమ్మ కామాక్షమ్మ, సంపూర్ణమ్మ, పీ రాధ, ప్రమీల, లక్ష్మికాంతం, నుగుణమ్మ, మనస్తానమ్మ, మారెమ్మ, పుష్పలత, లతారెడ్డి, ఇంద్రావతి, షేక్ పద్మజ, రహంతున్నిసా, రూతమ్మ, సుభాషిణి, పావని, రజని, నాగభూషణమ్మ తదితర అన్ని ప్రాజెక్టుల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



వింజమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గం పరిధిలో పలు పంచాయతీలకు చెందిన 74 మందికి 65 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుపేదలకు అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోకూడదని ఉద్దేశంతో వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం సహాయనిధిని పెద్ద ఎత్తున మంజూరు చేస్తూ పేదలకు అందించాలని ఎమ్మెల్యేలకు సూచిస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇలాంటి సహాయనిధి అందేది కాదన్నారు. నేడు ప్రజల ప్రభుత్వం అందుకు తగ్గట్టుగానే ప్రజలను ఆదుకుంటూ సేవలందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల మండలాల నాయకులు, లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

## శాంతకుమారి నియామకంపై బొల్లినేని హర్షం



వింజమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి మేకపాటి శాంతకుమారి నియామకం పట్ల మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శాంతకుమారికి జిల్లా గ్రంధాలయ చర్మన్‌గా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. శాంతి కుమారి గ్రంధాలయ వ్యవస్థ అభివృద్దికి పఠన అభివృద్దికి కృషి చేయగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.

## చేనేత కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణి



పొదలకూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : పొదలకూరు రమణారెడ్డి కాలనీ చేనేత కార్మికులకు ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో తుఫాను సహాయార్థం కూటమి ప్రభుత్వంలో తుఫాను సహాయార్థం చేనేతలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి సహకారంతో రమణారెడ్డి కాలనీ యందు 35 కుటుంబాలకు తుఫాను కారణంగా మగ్గాల గుంట లోకి నీళ్లు వచ్చి చేనేత కార్మికులు వసతి కోల్పోయిన ఎడల ఆఫీసర్ రజిని మేడం నిర్లక్ష్యం వల్ల చేనేత కార్మికులు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నా చేయటం జరిగినది, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి, వెంటనే స్పందించి చేనేత కార్మికులకు సహాయార్థం అందించాలని, అధికారులతో మాట్లాడి చేనేత కార్మికులకు సహాయార్థం అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పొదలకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బుద్దులూరు మల్లికార్జున నాయుడు, బక్కయ్య నాయుడు, చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవారం బాలాజీ జిల్లా ఉపాధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య, చేనేత పద్మశాలి సంఘ మండల అధ్యక్షులు చొప్ప వెంకటేశ్వర్లు, బిజెపి సీనియర్ నాయకులు ఓజిలి సుధాకర్, చేనేత ఐక్యవేదిక నాయకులు చింత గింజల సుబ్రహ్మణ్యం, బిజెపి పొదలకూరు మండల అధ్యక్షులు పూల ప్రశాంతు, బిజెపి మండల ఉపాధ్యక్షులు రాజ్యపూటి ధనుంజయ్య, బిజెపిమండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## బిల్ కలెక్టర్‌పై ఆరోపణలు డిప్యూటీ ఎంపీడీవో దర్యాప్తు ప్రారంభం



తోటపల్లి గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త : కోడూరు పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ముత్యాలయ్యపై విధులపట్ల నిర్లక్ష్యం, అనుమతులు లేకుండా గైర్హాజరు, అలాగే పంచాయతీ ఇంటి పన్నుల దుర్వినియోగం ఆరోపణలపై శాఖ పైస్థాయి అధికారులు సీరియస్ అయ్యారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్ ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో కె.లక్ష్మి నరసయ్య శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ కోడూరు పంచాయతీలో బిల్ కలెక్టర్ విధుల్లో అనియమాలు చోటుచేసుకున్నాయన్న ఫిర్యాదులు లభించాయని, ముఖ్యంగా ఇంటి పన్నుల వసూళ్లలో జరిగిన అనుమానాస్పద వ్యవహారాలపై స్పష్టత కోసం ఈ దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా పంచాయతీలో జరుగుతున్న అవకతవకలను జిల్లా పంచాయతీ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో విచారణ మరింత వేగం పుంజుకుంది. విచారణలో సేకరించిన సమాచారం, పత్రాలు, ప్రజల నుండి పొందిన వివరాలను సమగ్ర నివేదిక రూపంలో జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తామని డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మి నరసయ్య పేర్కొన్నారు. కోడూరు పంచాయతీలో జరిగిన ఈ పరిణామం స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఉదయగిరిలో ఫుట్ వేర్ దుకాణం దగ్ధం




ఉదయగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని గ్రామ పంచాయతీకి ఎదురుగా ఉన్న బాలాజీ ఫుట్ వేర్ షాపు శుక్రవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు 25 లక్షల నష్టం అంచనా వేస్తున్నారు దగ్ధమైంది. ఈ ఘటన చూసిన స్థానికులు వెంటనే షాపు యజమాని కటక వెంకటేశ్వర్లుకు తెలిపారు. వెంకటేశ్వర్లు వచ్చి షాపు తాళం తీసే లోపు మంటలు అకస్మాత్తుగా చెలరేగాయి. ఆ పరిసరాలలో ఒక్క సారిగా ఆందోళన నెలకొంది. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బందికి తెలియజేశారు. హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. వెంటనే అగ్ని మాపక సిబ్బంది కారణాలను గుర్తించేందుకు పోలీసు సిబ్బంది రంగంలోకి దిగారు. అప్పటికే దుకాణంలో ఉన్న దాదాపు పాతిక లక్షల విలువ చేసే సరుకు కాలిబూడిదైందని అనుకుంటున్నారు. కానీ దుకాణం యజమాని పలు అనుమానాలను వ్యక్తం చేశారు. దుకాణం యాజమాన్యం కుటుంబ సభ్యులు లబోదిబోమంటూ విలపించారు. పోలీసులు దుకాణాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి



బిట్రగుంట డిసెంబర్ 12 ప్రభాతవార్త : డిసెంబరు13న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షి దారులకు లోకఅదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి .సూచించారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు.అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేదీన శనివారం కావలి లో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షి దారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు,దళిత వర్గాలకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ మెగా జాతీయ లోక ఆదాలత్ లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షి దారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని కోరారు.

## పాఠశాల నందు అవగాహనా కార్యక్రమం



కావలి,డిసెంబరు12ప్రభాతవార్త : కావలి,ముసునూరు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలనందు ప్రిన్స్‌పాల్ సుజాత ఆధ్యక్షతన కావలిలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె. ఖాదర్ బాషా ఆధ్వర్యంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహములు, దుష్పలితములు, దంత సంరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు డాక్టర్ వినయ్ బాబు, డాక్టర్ వినోదఖ్ బాబులు పాల్గొని విద్యార్థులకు దంత పరిక్షలను నిర్వహించి దంతాలపై తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియపరిచారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్, రత్నమ్మ పౌండేషన్ అధ్యక్షులు ప్రసాద్ రావు, టైం టు హెల్ప్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వంద రోజుల కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి



కావలి,డిసెంబరు12ప్రభాతవార్త : వంద రోజుల కార్యక్రమాన్ని చక్కగా వినియోగపరుచుకోవాలని కావలి మండల విద్యాశాఖాధికారి బండి గోవిందయ్య విద్యార్థులను కోరడం జరిగింది. కావలి రూరల్ మండలం, సర్వాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల కార్యక్రమంలో శుక్రవారం యంఇఒ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ఈ పాఠశాలలో గత సంవత్సరం 19 మంది విద్యార్థులకు 500 పైన మార్కులు రావడం జరిగిందన్నారు. అలాగే 592 మార్కులు సాధించి జిల్లాలో రెండో స్థానంలో పాఠశాల నిలిచిందన్నారు. ఈ సంవత్సరం కూడా అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హోం కంపోస్టింగ్ తయారీ విధానంపై శిక్షణ



కావలి,డిసెంబరు12ప్రభాతవార్త : కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం కావలి పురపాలక సంఘ పరిధిలో 7వ వార్డునందు స్వచ్ఛ ంధ్రా, స్వర్ణాంధ్రా కార్యక్రమంలో బాగంగా పర్యవరణ రంగములో స్వయం ఉపాధి అనే అంశంపై వ్యర్థాల నుండి హోం కంపోస్టింగ్ తయారు చేసే విధానంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిదె తోటల పెంపక దారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి పురపాలక సంఘము వారు విండ్రో విధానము ద్వారా తయారు చేయబడిన సేంద్రీయ ఎరువులను మిద్దె తోటల పెంపకదారులకు ఆందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్‌లు, శానిటరి సెక్రటరీలు, మరియు ప్రజలు పాల్గొన్నారు.

## పెంచలస్వామి అన్నదానానికి రూ. లక్ష విరాళం



పెంచలకోన(రాపూరు),డిసెంబరు12ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి అన్నదానానికి శుక్రవారం దాతలు రూ. 1 లక్ష విరాళాన్ని ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీనారాయణకు ఆందజేశారు. తిరుపతి జిల్లా, తిరుపతి పట్టణానికి చెందిన యం.సి.ఆర్ కాలనీకి చెందిన సున్నపు శ్రీనివాస ప్రసాద్ వారి ధర్మపత్ని వర్ష గార్లు ఈ విరాళాన్ని నగదు రూపంలో అందజేశారు. స్వామి వారి అన్న ప్రసాదానికి విరాళం ఆందజేసిన దాతలకు స్వామి వారి తీర్ధ ప్రసాదాలను, చిత్రపఠాన్ని, శేషవస్త్రాన్ని సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ ఆందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇనస్పెక్టర్ పి. నరసింహ వున్నారు.

## మంత్రి ఆనంకు రుణపడ్డి వుంటాను



చేజర్ల డిసెంబర్ 12 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కేంద్ర టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో మండల పార్టీ అధ్యక్షులతో కాఫీ కబుర్లు అనే కార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్.సిరాజుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంను కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంత మంచి అవకాశం కల్పించిన రాష్ట్రదేవాదాయ ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామా నారాయ ణరెడ్డి, కిమ్స్ హాస్పటల్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ తాళ్లూరు గిరినాయుడులకు ఆయన ధన్యవాదాలు చెప్పారు. తెలుగుదేశం పార్టీకి విదేయుడుగా పనిచేస్తానని తెలిపారు.

## 16 వవార్డులో అట్టహాసంగా ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని 16 వవార్డులో కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, సీనియర్‌నాయకులు బిట్రగుంట నారాయణయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకున్ కట్ చేసి టపాసులు పేల్చారు.ఈ సందర్భంగా బిట్రగుంట ప్రమీలమ్మ,నారాయరాణయ్య మాట్లాడుతు అభివృద్ధికి నిర్వచనం ప్రసన్నకుమార్‌రెడ్డి అని వారు కొనియాడారు. ఆయన నిండు నూరేళ్ళు అష్టయిశ్వర్యాలతో తొలతూగాలని భగవంతుడ్ని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు.

## డే కేర్ క్యాన్సర్ సెంటర్స్ ఏర్పాటుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలు ఏంటీ..?



నెల్లూరు రూల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త : కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రాకార కేంద్ర ప్రభుత్వం దేశంలో డే కేర్ క్యాన్సర్ సెంటర్‌లను ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు ఏంటో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం లోక్‌సభలో ఈ మేరకు పలు ప్రశ్నలు వేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో డీసీసీసీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందా అని ఆరా తీశారు. క్యాన్సర్ రోగులు అధికంగా ఉన్న ఆయా జిల్లాలో డీసీసీసీ ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న / ప్రతిపాదించిన చర్యలు వివరించాలని తెలిపారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌ఎడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్య కుటుంటం సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ సమాధానం ఇచ్చారు. 2025-26 కేంద్ర బడ్జెట్ ప్రకటన ప్రకారం, ప్రభుత్వం రాబోయే 3 సంవత్సఊరాలలో జిల్లా ఆసుపత్రులలో డేకేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోందని, నీటిలో 200 కేంద్రాలను 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏర్పాటు చేయనున్నటుతెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ దేశవ్యాప్తంగా 297 డీసీసీసీ లను ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలపగా ఆంధ్రప్రదేశ్‌లో 14 డీసీసీఈలు ఉన్నాయని వెల్లడించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ క్యాన్సర్ రిజిస్ట్రీ డేటాను ఉపయోగించి జాతీయ అంతర విశ్లేషణను నిర్వహించిందని రాష్ట్రాలతో సంప్రదించి డే కేర్ క్యాన్సర్ సెంటర్ల స్థాపనకు ప్రణాళిక రూపొందించారని చెప్పారు. అధిక భారం ఉన్న జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలు ప్రతిపాదనలను సమర్పించాయని, జాతీయ కార్యక్రమ సమన్వయ కమిటీ ద్వారా తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. జనాభా ఆధారిత క్యాన్సర్ రిజిస్ట్రీ లేనందున ఆంధ్రప్రదేశ్ జిల్లా వారీగా క్యాన్సర్ కేసుల సంఖ్యపై ఐసీఎంఆర్ వద్ద ఎటువంటి సమాచారం లేదని పేర్కొన్నారు. అయితే ఐసీఎంఆర్-ఎన్‌సీఆర్‌పీ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 2024లో 76708 క్యాన్సర్ కేసులు నమోదైనట్లు వెల్లడించారు. క్యాన్సర్ నివారణ, నియంత్రణ ప్రయత్నాల కోసం నమ్మకమైన క్యాన్సర్ గణాంకాలను చేరుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా క్యాన్సర్ అట్లాస్‌ను ఏర్పాటు చేయడానికి ఐసీఎంఆర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింద తెలిపారు. జిల్లా ఆసుపత్రులలో వ్యాధి భారం, స్థలం లభ్యత, లాజిస్టిక్స్ ఆధారంగా డీసీసీసీలను ఆమోదించారని, అయితే సాధ్యాసాధ్యాలు ,రాష్ట్ర ప్రతిపాదనల ఆధారంగా డీసీసీసీలను ఇతర ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో కూడా ఏర్పాటు చేయవచ్చని తెలిపారు.

## కొబ్బరి, అరటి తోటలో సర్పిలాకార తెల్లదోమ మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించిన కృషి విజ్ఞాన కేంద్రం



**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త –వైద్యం :** కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు సమన్వయకర్త డాక్టర్ జీఎల్ శివ జ్యోతి ఆధ్వర్యంలో జగదేవిపేట గ్రామం నందు కొబ్బరి, అరటి తోటలను ఆశించు తెల్లదోమ యాజమాన్యం మీద రైతులకు శుక్ర వారం రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. కొబ్బరి, అరటి తోటలను తెల్లదోమ ఆశించి అధిక నష్టాన్ని మిగిలిస్తున్నాయని దీని యాజమాన్యం మీద రైతులకు శిక్షణ ఇవ్వడానికి ఉద్యాన పరిశోధన కేంద్రం, అంబాజీపేట నుంచి కీటక శాస్త్రం శాస్త్రవేత్త డాక్టర్ అనూష పాల్గొని తెల్లదోమ యాజమాన్యం మీద రైతులకు శిక్షణా ఇవ్వడం జరిగింది. రైతులు తప్పనిసరిగా తెలిపిన సమగ్ర యాజ మాన్య పద్ధతులను సామూహికంగా పాటిస్తేనే ఈ తెల్లదోమలు నివారించడలమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డ్, విజయవాడ స్టేట్ సెంటర్ డైరక్టర్ మంజునాథరెడ్డి పాల్గొని కొబ్బరి సాగులో ప్రభుత్వం చేస్తున్న పరిశోధనల గురించి, పథకాల గురించి రైతులకు వివరించడం జరిగింది. కొబ్బరి బోర్డ్ వారు కొబ్బరి సాగుకు ఒక హెక్టారుకి 56000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. న్యూక్లియస్ కొబ్బరి విత్తనాల తోట స్థాపించే రైతులకు 4 హెక్టార్లకు గాను 14.40 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. అదే విధంగా కేరా సురక్ష భీమా పథకం గురించి కూడా రైతులకు వివరించడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్ కుమార్ నాయక్ అరటి, కొబ్బరిలో పురుగులు తెగుళ్ళ యాజమాన్యం గురించి డాక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి వివరించారు. ఇందుకూరుపేట మండల అధ్యక్షులు ఏకుల్ల పవన్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి రైతుల సమస్యలు వివరించడం జరిగింది. ఏడీహెచ్ అనురాధ, ఏవో సురేంద్ర, హెచ్ఓ ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్‌ను కలిసిన సొసైటీ ఛైర్మన్



**వింజమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** నెల్లూరులోని కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డిని వింజమూరు సొసైటీ ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన ధనుంజయరెడ్డిని శాలువా పూలమా లతో సన్మానించారు. సొసైటీల అభివృద్ధి కోసం ఏవిధంగా చేయాలో రైతులకు ఎలా మెరుగైన సేవలు అందించాలో కొన్ని విషయాలపై మాట్లాడుకున్నారని సొసైటీ ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ముస్లిం మైనార్టీ యువజన విభాగం నాయకులు షేక్ మహబూబ్ భాషా, మాజీ సొసైటీ డైరక్టర్ కర్ణం శ్రీనివాసులు నాయుడు తదితరులు ఉన్నారు.

## సిద్దివిఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద పేదలకు అన్నదానం



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త :** బుచ్చి రెడ్డిపాళెం చెన్నూరురోడ్డులోని సిద్దివిఘ్నే శ్వం స్వామి ఆలయం వద్ద ఆలయ ఛైర్మన్ గాదం శెట్టి చెంగలరావు కుమార్తె యశ్వంతి జన్మదిన సం దర్భంగా పెద్దఎత్తున పేదలకు అన్నదానం చేశా రు. కార్యక్రమానికి వచ్చిన వారందరు ఆచి న్నా రినిశతమానం అని ధీవించారు. మూడు వందల మందికి పైగా పేదలకు అన్నదానం చేశారు. ఆలయ కమీటి సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## 104 వాహన వైద్య సేవలను పరిశీలించిన చల్లా



**వింజమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని చంద్రపడియతో గటపాలెంలో జరుగుతున్న 104 వాహనం వైద్య సేవలను శుక్రవారం జిల్లా తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి వింజమూరు సొసైటీ చర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పరిశీ లించారు. ఈ సంద్భంగా శిబిరానికి విచ్చేసిన రోగులతో చల్లా మాట్లాడుతూ వద్య సేవలు అందిస్తున్న విధానం ప అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో గ్రామీణ ప్రజలకు మెరుగన వైద్యం అందుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ యువజన విభాగం నేత షేక్ మహబూబ్ భాషా, సొసైటీ మాజీ డైరక్టర్ కర్ణం శ్రీనివాసులు నాయుడు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో పూడికతీత పనులు



**వింజమూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిధిలోని శంకవరం గ్రామంలో చెరువు సంబంధిత పంట కాలువల పూడికతీత పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఇరిగేషన్ ఏఈ మహేంద్ర పేర్కొ న్నారు. శుక్రవారం శంఖవరం చెరువు నుండి ప్రధాన పంట కాలువలు సుమారు 4 కిలోమీ టర్లు మేర జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శంఖవరం చెరువు పరిధిలో సుమారు 270 ఎకరాలు భూమి సాగులో ఉందన్నారు. అందులో 110 ఎకరాలు ఎర్రబల్లి పరిధిలో 160 ఎకరాలు శంఖవరం పరిధిలో భూములు రైతులు సాగు చేస్తున్నారన్నారు. రైతులకు నీటి ప్రవాహం సామర్థ్యం పెంచి నీటి సరఫరా చేసేలా ఈ పూడిక తీత ఉపయోగ పడుతుందన్నారు పూడికతీత పనులు ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు సంఘ అధ్యక్షులు భూమిరెడ్డి పెంచల్‌రెడ్డి, చెరువు ఉపాధ్యక్షులు బోరెడ్డి హజర త్‌రెడ్డి, నాయకులు చింతనబోయిన నరసింహులు, లక్ష్మీ ప్రసన్న, చెంచు నాయుడు, సంపూర్ణమ్మ, భూమి రెడ్డి నరసింహారెడిడ, భూమిరెడ్డి భక్తవత్సలరెడ్డి, బోగిరెడ్డి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ బక్క పోలయ్య, చింతనబోయిన సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారాయుని పాలెం సైన్స్ ఉపాధ్యాయుడికి కలెక్టర్ అభినందన



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** చండీఘర్ లో ఆరవ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో మన రాష్ట్రం నుండి పాల్గొన్న బోగోలు మండలం చెన్నారాయునిపాలెం భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యా యుడు ఏవి సుధాకర్ ను జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా గురు వారం ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం అని తెలిపారు .విజన్ ఆఫ్ వికసిత్ భారత్ అనే అంశంపై సుధాకర్ మాట్లాడటం జరిగింది. అతి తక్కువ ఖర్చుతో, పనికిరాని వస్తువులతో అద్భుతంగా తయారుచేసిన నమూనాలను అక్కడికి విచ్చేసిన విద్యార్థులకు, సందర్శకులకు వివరించి అభినందనలు పొందారు . కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ,హర్యానా మంత్రి కిషన్ కుమార్ బేడీ, సీఎస్ఐఆర్ డైరెక్టర్, ఐఏటీఎం డైరెక్టర్, ప్రముఖ శాస్త్రవేత్తలు చిన్నారుల కోసం సుధాకర్ ఏర్పాటు చేసిన సైన్స్ మ్యూజియం విశేషాలు తెలుసుకొని ప్రోత్సహించారు. భవిష్యత్తులో పాఠశాల విద్యార్థులను కూడా ఇలాంటి ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ కు తీసుకుని వెళ్లే విధంగా ప్రాజెక్టుల రూపొందిస్తామని సుధాకర్ తెలిపారు. విజయవంతంగా పాల్గొని పాఠశాలకు విచ్చేసిన సుధాకర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం సన్మానించి అభినందించడం జరిగింది.

## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి




**కోవూరు, డిసెంబరు12 ప్రభాత వార్త :** కళాశాల వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డాక్టర్ నిరంజన్ అన్నారు. కోవూరులోని కొత్తూరు లో ఉన్న కేఎస్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వాతావరణంలో నీటిని వేడి చేసుకుని తాగాలని సూచించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నాగరాజు, సీహెచ్‌వో ప్రభావతి, సూపర్‌వైజర్ ఇలియాజ్, ఎంఎల్‌హెచ్‌పీలు నాగమణి, సురేఖ, షాలినీ, హెచ్ఎస్ సురేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే

**– వంద రోజులు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలి**



**కోవూరు, డిసెంబరు12 ప్రభాతవార్త :** పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని , ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంటే ఉంటాయని డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థు లతో శుక్రవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తు తం విద్యాశాఖలో పదవ తరగతికి సంబంధించి వంద రోజుల ప్రణాళిక రూపొందించిందన్నారు. దీనిని ప్రతి విద్యార్థి ప్రణాళికబద్ధంగా అనుసరిస్తే నూరుశాతం ఫలితాలు తప్పక వస్తాయన్నారు. ఈ నాలుగు నెలల పాటు టీవీ, సెల్‌ఫోన్, ఇతర కార్యక్రమాలకు స్వస్తి చెప్పాలని విద్యార్థినులకు సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేలా చొరవ చూడాలన్నారు. ఈ వంద రోజుల పాటు ప్రతి పదవ తరగతి విద్యార్థి తప్పక పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు, డిసెంబరు12 ప్రభాతవార్త :** వసతి గృహ పరిసరాలను సంక్షేమా ధికా రులు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏఎస్‌డబ్ల్యూవో తిరుప తయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డ బ్ల్యూ కార్యాలయంలో శుక్రవారం ఆయన కోవూరులోని వసతి గృహ సంక్షేమా ధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రతి సంక్షే మాధికారి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అవసరమైన వారికి మంచినీరు వేడి చేసి ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు ఉన్న వసతి గృహ సంక్షేమాధికారులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి నూరుశాతం ఫలితాల సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాల వారీగా పనితీరుపై సమీక్షించారు.

## వేగూరు పంచాయతీ భవనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



**కోవూరు, డిసెంబరు12 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ కార్యాలయం పూర్తిగా మరమ్మతులలో ఉందని, దీనికి ప్రత్యా మ్నాయంగా వేరే ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన వేగూరు పంచాయతీ కార్యాలయాన్ని నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ భవనం పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురైందని , సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు కూడా నివేదిక ఇచ్చారన్నారు. ప్రత్యామ్నాయంగా ఈ గ్రామంలో వేరే భవనంలో పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, తదితరులు ఉన్నారు.

## భారీస్థాయిలో అన్నదానం



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్క రించుకుని శుక్రవారం కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో భారీస్థాయిలో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.

## విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం



**కోవూరు, డిసెంబరు12 ప్రభాత వార్త :** ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యా లు వెలుగులోకి వస్తాయని డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికో న్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా విద్యార్థుల కొరకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును నియమించడం జరిగింద న్నారు. వారు ఇచ్చిన సూచనలు, సలహాలు ప్రతి విద్యార్థి తప్పక పాటిస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను తప్పక పాటించాలన్నారు.

– 75 రోజుల ప్రణాళిక జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు 75 రోజుల ప్రణాళికను ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందని ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి సారించేలా ఉపాధ్యాయులు తగు చొరవ తీసుకోవాలన్నారు. తద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ 75 రోజుల ప్రణాళికను ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టిగా విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ 75 రోజుల పాటు ప్రతి పాఠశాలను తహసీల్దార్, ఎంపీడీవో, ఇతర మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు కూడా ఒక ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. పాఠశాలలో సి-గ్రేడ్, డి-గ్రేడ్ లు ఉన్న విద్యార్థులను గుర్తించి వారి పట్ల తగు చొరవ తీసుకోవాలన్నారు. 10వ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళికను జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల వందనం స్వీకరించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కోవూరు లేడీ డాన్ అరుణపై పీడీ యాక్ట్

**కోవూరు, డిసెంబరు12 ప్రభాతవార్త :** జిల్లాలో దొంగతనం, దాడులు, బెదిరింపులు, మోసాలు, గంజాయి కేసులతో పలుమార్లు వివాదాల్లో నిలిచిన లేడీ డాన్ నిడిగుంట అరుణపై అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. కోవూరు మండలం పడుగపాడు గ్రామానికి చెందిన అరుణపై మూడు స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం కోవూరు పోలీస్ స్టేషన్లో దాడి, చీటింగ్ కేసులు,నవాబ్ పేటలో ఓ వ్యక్తిని చంపుతామని బెదిరించిన కేసు, వేదయపాలెంలో గంజాయి కేసుతో పాటు విజయ వాడలో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని మోసం చేసిన ఘటనలు ఆమెపై నమోదయ్యాయి. వరుస కేసులతో ప్రజల్లో భయం నెలకొంది.పరిస్థితులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు అరుణపై పీడీ యాక్ట్ అమలు చేశారు. ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న అరుణను భద్రతా కారణాల దృష్ట్యా కోవూరు పోలీసులు కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు తెలిపారు.అరుణ అరాచకాలపై పీడీ యాక్ట్ విధించడం ద్వారా చట్టవ్యతిరేక చర్యలకు చెక్ పడుతుందని పోలీసులు పేర్కొన్నారు.

## రబీలో పంటల సంరక్షణ అధికారుల బాధ్యత

**– చీడపీడల నివారణకు ప్రాధాన్యత నివ్వండి – పి.సత్యవాణి**



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** పంటలను ఆశించే చీడ పీడల నివాణ పట్ల రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన దిగుబడులు సాధిం చేలా సహాయ వ్యవసాయ సంచాలకులు కృషి చేయాలని వ్యవసాయ శాఖ జా యింట్ డైరెక్టర్ పి.సత్యవాణి సూచిం చారు. శుక్రవారం నెల్లూరు ముత్తుకూరు రోడ్డులో ఉన్న ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఆత్మ వ్యవసాయ పరిశోధనా స్థానం సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ నెల శిక్షణ పరిశీలన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సత్యవాణి వరి, ఇతర పంటల సంరక్షణ చీడపీడల నివారణపై పలు సూచనలు చేశారు. పలువురు సహాయ వ్యవసాయ సంచాలకులు తమ పరిధిలోని రబీ పంటలపై ప్రస్తుత స్థితి ముఖ్యంగా వరి పంటలో కనిపిస్తున్న తెగుళ్లపై నివేదికలు సమర్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులకు తగిన సాంకేతిక సూచనలు అందజేశారు. అదేవిధంగా ఏదైనా ప్రాంతంలో అధికంగా తెగుళ్ల వ్యాపించినట్లయితే శాస్త్రవేత్తల బృందం తక్షణమే వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించి నివారణ చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ శారద, ఏఆర్ఎస్ ప్రిన్సిపాల్ ఓ.వెంకటేశ్వర్లు, పొదలకూరు టీఆర్ఎస్ శాస్త్రవేత్త రాజేష్, అన్ని సబ్ డివిజన్ల సహాయ వ్యవసాయ సంచాలకులు, ఏవోలు పాల్గొన్నారు.

## ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం



**వెంకటాచలం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** వెంకటాచలం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని అన్ని సచివాలయంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈదగాలి గ్రామ ంలో ఎరువులు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పి ఎస్ సి ఛైర్మన్ రాధాకృష్ణ నాయుడు, మండల కన్వీనర్ రాధాకృష్ణారెడ్డి, సర్వేపల్లి కెనాల్ డిస్ట్రిబ్యూటీ ఛైర్మన్ చల్లా నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుకూరు ని కలిసిన సోమనబోయిన రాజశేఖర్



**సీతారామపురం డిసెంబర్ 12 ప్రభాతవార్త :** నెల్లూరు సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డిని నెల్లూరుని కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో శుక్రవారం సీతారామపురం సొసైటీ అద్యక్షులు సోమన బోయిన రాజశేఖర్ మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అంద జేశారు.ఈ సందర్భంగా సీతారామపురం మండల ంలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర సహకార బ్యాంకు నుండి ఎక్కువ నిదులను అందించాలని కోరామన్నారు.

## పదోతరగి విద్యార్దులకు బుక్స్ పంపీణి చేసిన యుటిఎప్



**సీతారామపురం డిసెంబర్ 12 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఆదర్శ పాఠశాల కెజిబివి పాఠశాలలో జరుగుతున్న పదోతరగతి విద్యార్థి నులకు యుటిఎప్ రాష్ట్ర శాఖ రూపొందించి ప్రచురి ంచిన ఎస్ఎస్‌సి టెకెస్టు పేపర్‌లో ఉచితంగా ఇవా ్వలనే మండల శాఖ నిర్ణయం మేరకు శుక్రవారం విద్యార్దులకు పంపీణి చేయడం జరిగింది. పుస్తకాల పంపీణికి కావలసిన ఆర్దిక సహాయం ను అడిగిన వెంటనే స్పందించి 14500 రూపాయాలను ఆర్దిక సహాయం చేసిన టిడిపి మండల ప్రధానకార్యదర్శి ము త్తూరు సుమన్ కార్యదర్శి సయ్యద్‌బాషా,యుటిఎప్ జిల్లా కౌన్సిలర్ యదమ తిరపతయ్యలకు సీతారా మపురం యూటిఎప్ శాఖ ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో యూటిఎప్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శలు ఎం.మహేష్,జి .వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి యదమ తిరపతయ్య, పేరాల శ్రీనివా సులు,బోగ్యం శ్రీనివాసులు, తదితరులు పాల్గోన్నారు.

## రైతు సేవ కేంద్రాల్లో విత్తనాల పంపిణీ ప్రారంభం



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** మండలంలో ఇటీవల దిత్వా తుఫాను కారణంగా దెబ్బతిన్న సుమారు 4 వేల ఎకరాల నారుమడుల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో వరి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో 80 శాతం సబ్సిడీపై రైతులకు ఇచ్చేందుకు కేఎన్ఎమ్ -1638, ఆర్ఎన్ఆర్ -15048 రకాలుగా మొత్తం 290 క్వింటాళ్ల వరి విత్తనం తోటపల్లి గూడూరు మండలానికి తెప్పించినట్లు వెల్లడించారు. వరిగొండ రైతుసేవా కేంద్రం, తోటపల్లి గూడూరు బిట్ 1 రైతు సేవా కేంద్రంల్లో విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా రైతులకు విత్తనాలను అందజేశారు. మండలవ్యవసాయ అధికారి శిరీష రాణి మాట్లాడుతూ దిత్వా తుఫాను ప్రభావంతో నారుమడలు దెబ్బతిన్న రైతులు తమ గ్రామంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు సేవా కేంద్రాల ద్వారా సబ్సిడీ విత్తనాలను పొందవచ్చు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ డైరెక్టర్ చిన్న బాబు రెడ్డి, మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో గ్రామసభ



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు-1 లో గ్రామసభను తహసీల్దార్ వి.సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని వివిధ రెవెన్యూ సమస్యలను స్వయంగా పరిశీలించి, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. భూ వివాదాలు, రికార్డు సవరణలు, పత్రాల ధృవీకరణ వంటి అంశాలపై గ్రామస్తులు ఉంచిన అభ్యంతరాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామసభలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని తమ సమస్యలను వివరించగా, అధికారులు వాటిని జాగ్రత్తగా నమోదు చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెండో విడత గ్రామ సందర్శన తేదీ త్వరలోనే ఖరారు చేసి గ్రామ ప్రజలకు తెలియజేస్తామని తహసీల్దార్ సుధీర్ తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినడం, పరిష్కారం కోసం వెంటనే చర్యలు ప్రారంభించడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతున్నదని తహసీల్దార్ పేర్కొన్నారు.

## కొమ్మరపూడిలో అధికమైన కుక్కలు, కోతుల బెడద



**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ మండలం కొమ్మరపూడి గ్రామంలో కుక్కలు, కోతులు అధికమయ్యాయి. కోతులు రెండు మూడు రోజులకోసారి గ్రామంలో అధికంగా సంచరి స్తున్నాయి. ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. చేతిలో ఏదైనా కవర్లు తెచ్చుకుంటుండగా లాక్కొని వెళ్తున్నాయి. మరో వైపు కుక్కలు కూడా అధికమై రాత్రి వేళల్లో అరుస్తూ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొత్తగా ఎవరైనా గ్రామంలోకి ప్రవేశిస్తే కుక్క కాటుకు బలవుతున్నారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కలుగజేసుకుని విపరీతమన కుక్కలను తరలించి, కోతులను పట్టి దూర ప్రాంతాలకు తరలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సుబ్బారెడ్డి కి అంతర్జాతీయ పురస్కారం




**వెంకటాచలం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** విక్రమ సింహపురి విశ్వ విద్యా లయంలో సోషల్ వర్కింగ్ విభాగానికి చెందిన వెంకట సుబ్బా రెడ్డికి కమ్యూనిటీ డెవలప్మెంట్ రంగంలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి అంతర్జాతీయ పుష్కారాన్ని అందజేశారు. వీనస్ ఇంటర్నే షనల్ ఫౌండేషన్ ప్రకటించిన అవుట్ స్టాండి ంగ్ పరిశోధన ఇన్ కమ్యూనిటీ డెవలప్మె ంట్ 2025 అవార్డు అందుకున్నారు. వీనస్ ఇంట ర్నేషనల్ ఫౌం డేషన్ ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేస్తారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సోషల్ వర్కింగ్ విభాగానికి చెందిన వెంకటసుబ్బారెడ్డికి రావడంతో ఉపకళపతి అల్లం శ్రీనివాసరావు, రిజిస్టర్ సునీత, సోషల్ వర్కింగ్ విభాగం అధిపతి డాక్టర్ మధుమతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉదయ్ శంకర్ అల్లం, విశ్వవిద్యాలయ సహస్ర ఉపాధ్యాయులు, సుబ్బారెడ్డికి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాపూరు ఆర్టీసి బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



**రాపూరు,డిసెంబరు12ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహన్ని స్థానికులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం ఆందించడంతో వారు అక్కడకు చేరుకోని మృతదేహన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ వ్యక్తి మృతి పట్ల కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

